

# జీవితానికి అర్థం...

వాత్సవి

**చేతికందిన అమృత భాండాన్ని ధూళిలో కలిపి జీవితాన్నే అంతం చేయాలని సంకల్పించే వారు కొందరు. బ్రతకలేక, చావలేక, మనుగడకు అర్థం లేకపోయినా జీవించేవాళ్ళు మరికొందరు.**

"రాజూ,

ఆ రోజు—

పవిత్ర పినాకినిలో మునిగి భార జీవితాన్ని ముగించుకోవాలని వెళ్ళాను.

ఆత్మహత్యకు పాలుపడవలసినంతటి అవసరం నీ కేమి వచ్చిందని నువ్వడగవచ్చు.

సంశ్లిష్ట సంకీర్ణమైన మనోభావాల కీకారణ్యంలో నా కే దారీ తెలీని రోజు నీ కెలా చూపను?

అంతులేని ఆర్థికపు చిక్కుల్లో తగులుకొని బయటపడలేకనో—లేక...

హృదయారామంలో ప్రతిష్ఠించిన ఆరాధనా వేదికమీద ప్రేమదేవత అధిష్ఠించను అంగీకారాన్ని ఇవ్వనందువల్లనో, లేక

సామాన్యుల గుండెలను పిండే అలాంటి మరి కొన్ని అనర్థాలు సంభవించడంవల్లనో—జీవితాన్ని ముగించుకోవా లనుకున్నానని నువ్వనుకోవచ్చు.

అలాంటి వేం కావు.

నా ఆత్మహత్యాప్రయత్నానికి కారణాలు చెప్పితే ఈ ప్రపంచం ఆశ్చర్యంతో నోరు తెరిచి నవ్వాక పిచ్చివాడ్నికూడా జమకడుతుంది.

చేతి కిచ్చిన అమృత భాండాన్ని ధూళితో కలిపి నప్పుడు పిచ్చాడనక మరే మంటుంది?"

నా మనోవాంఛను చిత్రించాలంటే చేత కావడం లేదు.

రంగులన్నీ గజిబిజిగా తయారవుతున్నాయి.

అయినా చేతనయినంతవరకూ ప్రయత్నిస్తున్నాను.

ఆ రోజు—

అందరిలో నే నొకణ్నని—అందరికన్నా అధికుణ్నే కానని···

ఇన్నాళ్ళుగా నాలో—

తాతయ్య చూసిన గాయకుడూ—

నాన్న చూసిన ప్రజానాయకుడూ—

అమ్మ చూసిన చిత్రకారుడూ—

నేను చూసిన కథకుడూ—

అందరినీ మోసగించి ఆశలు నిరాశలుచేసి, చిక్కని అంధకారపు తెరలచాటున లీనమైపోయారని అనిపించింది.

తిరిగి వచ్చిన కథలన్నీ కథకుణ్నే కాలేనని నొక్కి చెప్పాయి.

తియ్యదనం లోపించిన కంఠం గాయకుణ్నే కాలేనని తీర్మానించింది.

వాక్చాతుర్యం లేని భాష ప్రజానాయకుణ్నే కాలేనని చెప్పింది.

రంగులను కలపలేని కుంచె చిత్రకారుణ్నే కాలేనని నిరూపించింది.

ఆ రోజు చేసుకొన్న నిర్ణయం—

నే నొక సామాన్యుణ్నని—సీతాగ, గోపాలంలా, శేఖరం లా, వెంకటావులా, సుబ్బయ్యలా, పేరయ్యలా.

అవును. సామాన్యుల్లో నే నొక సామాన్యుణ్నే! నాలో ప్రత్యేకత లేదు.

నా చుట్టూ ఉన్నవాళ్ళు నామీద పెట్టుకున్న ఆశల్లో ఒక్కటీ నిజంకాలేదు. ఇక కాబో

# జీవితానికి అర్థం

దనీ ఆ రోజే తెలుసుకొన్నాను.

ఏదో ఉద్ధరిస్తానని ( ఎవర్నో తెలీదు )—

ఏదో ఘన కార్యం చేస్తానని—

నీలాకాశంలో—నీలాభ్రాల నీడల్లో—అంతకన్నా నీలమైన నీలిమేడలు కట్టుకొని తేలిపోతున్న సమయంలో—

నీలిమేఘాల నీడల్లోని నీలిమేడలు క్షణంలో తమ అస్తిత్వాన్ని కోల్పోయి, మేఘ మాలికల కన్నీళ్ళలో కలిసిపోయాయి.

అసామాన్యుణ్ణనుకున్న నేను—సామాన్యుణ్నే తప్ప మరేం కాలేదని, కాలేనని తెలుసుకొన్న రోజు. అవును. ఆ రోజు ఎలా చెప్పను?

వెయ్యి బాణాలు ఒక్కసారిగా గుచ్చుకొన్నట్లు హృదయం రుధిర స్రవంతిలో మునిగిపోయిన రోజు—

హృదయంలో దట్టంగా పులుముకొన్న నల్లని మసి జీవిత వదనంమీద వికృత నటనంచేసి వెక్కిరించిన రోజు—

అవును. ఆ రోజు జీవించడం అనవసరమనిపించింది.

అర్థంకాని ఆలోచనలూ—

అవ్యక్తమైన ఆవేదనలూ—

అణగారిపోయిన ఆశలూ—

ఆ రోజు జీవితాన్ని ముగించమని నన్ను బలవంతపెట్టాయి.

నీకు తెలుసు నా విచిత్ర మనస్థితి.

"నీవు ఏమౌతావోనని నాకు బెంగ" అన్నావు ఓ రోజు కన్నీటి పొరగుండా.

ఆ రోజు హృదయం కన్నీటి ముద్దయిపోయింది.

నీ అనురాగ జలధికి వారధికట్టి, నన్ను నేను రక్షించుకోవాలని లెక్కకుమించిన ప్రయత్నాలు చేసి చివరకు అందులో మునిగిపోయిన రోజు.

విజయం నీదేననీ—

పరాజయం నాదనీ—తెలుసుకున్న రోజు.

నామీద నేను నిలబడలేననీ, దృఢమైన, బలమైన, కఠినమైన నీ హృదయపు సర్వాధికారం క్రింద తప్ప మరో చోట జీవించలేననీ తెలుసుకున్న రోజు—దూరంగా వెళ్ళిపోయిన నీ దగ్గరకు రెక్కలు కట్టుకుని వాలాలనిపించింది.

నీ కనురెప్పల నీడలో నా జీవితాన్ని గడపాలనిపించింది.

కానీ, అది అసమంజసంగా, అర్థరహితంగా కనిపిస్తుంది. నాక్కాదు. ఈ లోకానికి.

హృదయం విచిత్రమైన స్థితిలో వీగిపోతుండగా పినాకినీ తీరం చేరుకున్నాను ఆ రోజు.

మెల్లగా, చల్లగా ప్రవహిస్తున్నది పినాకిని. పూర్ణిమనాటి చంద్రుడు నీళ్ళలో తన బింబాన్ని చూసుకుని మురిసిపోతున్నాడు.

చల్లని గాలి వీస్తున్నది.

ప్రవాహవేగం ఉద్ధృతంగా ఉన్న చోటుకు త్వరత్వరగా చేరుకొన్నాను..'

చల్లని నదీమతల్లి చేతులు చాపి నన్ను కడుపులో దాచుకొనేందుకు సిద్ధంగా ఉంది.

కానీ క్షణక్షణం అధైర్యం మనసులో గూడుకట్టుకుంటున్నది. జారిపోతున్న గుండెలను చిక్కబట్టుకుని నీళ్ళలోకి దిగాను. చల్లని నీళ్ళు కాళ్ళను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్నాయి.

మనసులో ఘోర సంగ్రామం చెలరేగింది.

"ఈ ఒక్క రోజుకు ఈ ప్రయత్నం మానుకో. నా కోరిక మన్నించు. రేపు నీ ఇష్టం వచ్చినట్లు చేద్దువుగానీ!" దీనాతిదీనంగా ప్రార్థించింది మనసు.

"ఊహు. ఈ రోజయినా, రేపయినా ఒకటే. జీవితంమీద ఆశ చూపుతున్నావు. నా కీ జీవితం వద్దు. నన్ను బలవంతపెట్టకు!" విసుక్కున్నాను.

"ఈ రాత్రి ఎంత బావుందో చూడు. ఈ వెన్నెల, ఈ ప్రకృతి, దూరంగా ఆ వంతెన, ఎదురుగా కనిపిస్తున్న రంగనాయకుల దేవాలయం. ఎంత మనోజ్ఞంగా ఉందో!"

"ఉ....."

కాళ్ళు నన్ను ఒడ్డుకు చేర్చాయి.

గంటసేపు ఆలోచించి వెనక్కు తిరిగాను, రేపు తప్పకుండా రావాలని!

ప్రకృతి రమణీయం చూసి ఆనందించాలని కాదు. సమీపంలో ఉన్న మృత్యువుకు భయపడి!

రోడ్డుమీంచే నడుస్తున్నాను.

దేవాలయం దగ్గరికి వచ్చాను.

"బాబూ!"

వెనక్కు తిరిగి చూశాను.


**శ్రీ యోగాశ్రమము**

**పెదవాల్తేరు**

**విశాఖపట్టణము-3.**


**☞ డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్సచేయబడును. కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి, నపుంసకత్వము, సంతానములేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.**

**వివరములు తెలియగోరువారు ఒక రూపాయి పంపవలయును.**


## గమనిక

*ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీకి వచ్చిన కథలలో బహుమతులు పొందనివి, ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపడం జరుగుతున్నది. అదే విధంగా ప్రచురణార్హమని నిర్ణయించిన కథల రచయితలకు, రచయిత్రులకు ఆ సమాచారం తెలియపరచడంకూడా జరుగుతున్నది.*

*ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి అవకాశం లేదు. పోటీకి కథలు పంపినవారు దీనిని గమనించాలని కోరుతున్నాము.* —ఎడిటర్




## చైనా ఆటకట్టు

ముష్కరుడైన శత్రువు యావచ్ఛక్తితో దురాక్రమణ జరిపినప్పుడు ప్రతిఘటించడానికి ధైర్య సాహసాలతోపాటు ఆయుధాలు కూడా అవసరం. భారత దేశం ఆయుధ ధారణ చేస్తున్నదంటే ఆశ్చర్య పడవలసిన పని లేదు.

---

బిచ్చగాడు.

లోతుకుపోయిన అతని కళ్ళు లైటు కాంతిలో ఏమో మాట్లాడుతున్నాయి.

ఆ భాష నా కర్థం కాదు.

"ఏం?"

"ఉదయంనుండీ ఒక్క నయాపైసా దొరక లేదు." అది నా తప్పయినట్లు ఫిర్యాదు చేశాడు.

"దొరక్కుంటే?"

"మూడు రోజులనుంచీ పస్తు. బాబూ!'

"ఉ....."

"ఒక్క అణా ఉంటే ఇవ్వండి. పిల్లోడు ఆకల్తో సచ్చిపోతున్నాడు."

"ఆకలి?"

అదెలాంటిదో తెలిస్తేగా?

"అవును బాబూ! ఆకలి. .ఒక్క అణా బాబూ. మీకు పుణ్యముంటుంది. మీ కాళ్ళు పట్టుకుంటాను. మీ మేలు మర్చిపోను. మీ కడుపులో పుడతా. బాబూ"

"చాలు!'

ముందుకు నడిచాను.

వెంటబడ్డాడు.

ఆగాను.

అణాకోసం చెయ్యి చాపాడు.

లోతుకుపోయిన కళ్ళల్లో ఆశ—

పాలిపోయిన పెదవులమీద హాసం—

వాడిపోయిన వదనంలో విషాదం—

మనసులో సరిగ్గా లక్ష ప్రశ్నలు!

విషసర్పాల్లా బుసకొట్టి భయపెట్టాయి. తప్పించుకోవా లనుకున్నాను. నాగస్వరంలాంటి తర్కంతో జోకొట్టా లనుకున్నాను. ప్రయత్నా లన్నీ విఫలమయ్యాయి. బుసకొట్టి కాటేశాయి. బాధతో విలవిలలాడిపోయాను.

ఆ బాధలో—

మానవత్వం మరుగుపడింది.

బిచ్చగాణ్ణి పీడించి ఆనందించాలన్న రాక్షస మైన కోరిక హృదయంలో ప్రళయ నృత్యం చేసింది.

"ఒక్క అణా చాలా?"

"చాలు బాబూ!"

"ఏమొస్తుంది?"

"టీ!"

"రేపు?"

"ధర్మ పెభువులు ఎవరో రేపూ యిస్తారు బాబూ!"

హృదయం మెలికలు తిరిగి విరిగిపోయింది.

జీవితంమీద నాకులేని లాలస వానికుందని యీర్ష్య!

నాలోలేని ఆశ వానిలో ఉందని కుళ్ళు!

నాలోలేని సంతృప్తి వానిలో ఉందని బాధ!

తీక్ష్ణంగా వాని కళ్ళల్లోకి చూశాను. ఆ కళ్ళల్లోని భావాలన్నీ ఆకళింపు చేసుకోవాలని పిచ్చి ప్రయత్నం చేశాను.

"అలా ఎన్ని రోజులు?"

"బతికినన్నాళ్ళు."

"అలాంటి బ్రతుకు బ్రతక్కుంటే నేం?"

తెల్లపోయి చూచాడు. మరుక్షణంలోనే తేరుకున్నాడు.

"బతక్క చస్తామా బాబూ?"

"చస్తేమటు కేం?"

"పుట్టాక బతకాలిగా?"

"అడుక్కుతిన్నా!"

క్రూరమైన నా నవ్వులో రాక్షసత్వం తొంగి చూచింది. ఆ వికటాట్టహాసపు వికృత ధ్వనులు బిచ్చగాని గుండెలను వ్రయ్యలుచేశాయి.

లోతుకుపోయిన బిచ్చగాని కళ్ళల్లో, గుండె ల్లోని బాధ మారుమోగింది.

జీవితంలో ఏం సాధించలేని నేను—

బ్రతకలేక చావలేక

చచ్చేవాళ్ళను సాధించి సంతృప్తి చెందాలని-

ఆకలి బ్రతుకులతో ఆటలాడి

ఆనందించాలని—ఆ ఆనందంలో,

సంతృప్తిలో, ద్వేషాన్ని,

కర్కశత్వాన్ని

కప్పిపుచ్చాలని—

ప్రయత్నించి—

విఫలుణ్ణై—

వలవల

విలపించాను.

అంతలో ఆరేళ్ళు దాటని ఓ అబ్బాయి బిచ్చగాని దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

ఒక్కసారి చూస్తే కలలోకి వచ్చేటంతటి అసహ్యంగా, భయంకరంగా ఉన్నాడు.


"వీణ్ణి చూసన్నా అణా ఇవ్వండి బాబూ!"

"ఏమౌతాడు?"

కంఠం కంపించింది.

కళ్ళు చెమ్మగిల్లాయి.

"కొడుకు....వీడికోసమే బాబూ యింత కష్టం."



# చదవదగిన పుస్తకాలు

## ప్రయాణమైంది ప్రజారథం

*[నవల. రచన: పి. వి. రత్నం. శ్రీ విజయవెంకటేశ్వర పబ్లికేషన్స్, ఏలూరు. 1/8 క్రౌను, 94 పేజీలు; రూ. 1:50]*

ఒక తరంలో జీవిస్తూ, మరోతరం గురించి ఊహించి కలలు కనడం సరదాగా ఉంటుంది. శ్రీ గుడిపాటి వెంకటచలం ఎప్పుడో బ్రిటిష్ వారి హయాంలో కాంగ్రెస్ రాజ్యం ఎలా ఉంటుందో ఊహించి ఓ చక్కని కథ వ్రాశారు. అది యదార్థం కాలేదనుకోండి. అలాగే పాశ్చాత్య రచయితలు కొందరు, సామర్‌సెట్ మాం, జేమ్స్ జాయిస్ వంటివారు మరో ప్రపంచాన్ని గురించి కన్న కలలు నవలలైనాయి. నియంతల పాలనలో క్రుగ్గి, సామ్యవాద వ్యవస్థా నిర్మాణం ఊహించి రష్యా రచయితలు, అనేకమైన తీయని స్వర్గాల్ని సృష్టించుకున్నారు. రష్యాను అనుసరించింది చైనా.

అటువంటి స్వర్గాలను ఊహిస్తూ మరో లోకం సృష్టిద్దామనుకొంటున్న రచయిత శ్రీ పి. వి. రత్నం. ఆ ధ్యేయంతో చేసిన చిన్న యత్నమే 'ప్రయాణమైంది ప్రజారథం.'

నవల ఆశయం దొడ్డది. కాదనలేం. కాని చేతిలో పెట్టినంతమాత్రాన పండగ కాదు. సామ్యవాద సమాజ నిర్మాణం ఎప్పటికి సాధ్యమయేటట్లు? అంతవరకు దాని రూపు రేఖలు ఎట్లా ఉంటాయి?

జీవితం అర్థం చేసుకున్నా, సార్థకం చేసుకో

> **గమనిక**
>
> *సమీక్షార్థం 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, విజయవాడ'కు రెండు ప్రతులు పంపవలసి ఉన్నది.*
>
> —ఎడిటర్

లేని లోభి నాగయ్య, డబ్బై లక్షలు సంపాదించి, కన్న కూతురు విజయకు అప్పగించి, తన పేరు శాశ్వతంగా చరిత్రలో ఉండిపోయేటట్లు చేయమని కోరి మరణిస్తాడు.

ఆయన కోరిక నిలబెట్టటంకోసం విజయ విశ్వవిద్యాలయంలో చదువు మాని, అనేకమైన మంచి పనులు చేస్తుంది. వాడలు కట్టిస్తుంది. స్కూలు, ఆసుపత్రి నెలకొల్పుతుంది. ఒక దిన పత్రిక పెడుతుంది. ఈ మంచి పనులు చేయడానికి తనకు తోడ్పడ్డ చంద్రమౌళి అనే రాజకీయవాదిని మనసార ప్రేమిస్తుంది. లోకులు నిందించే సమయంలో వివాహం చేసుకుంటుంది.

చౌకబారు సినిమా కథలను మనసులో పెట్టుకుని, దానికి ఒక ఆశయాన్ని ముడిపెట్టి అల్లిన నవల ఇది.

"శాంతి, క్రాంతి రావడానికి ముందు మేధావులు ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలి."

"ప్రజల్లో చైతన్యం కావాలి, ప్రజల అవసరాలు అడుగకుండానే చేసే ప్రభుత్వం మనం చూడాలి."

ఇలాంటి ఆశయాలు శ్రీ రత్నంవి. నవలా రచనలో పరిణతి సంపాదిస్తే ఈ రచయిత చక్కని నవలలు వ్రాయగలరు.

## ఇంద్ర ధనుస్సు

*[కథల సంపుటి. రచన: కంది కొండ. 108 పేజీలు. వె 1 రూ. ప్రచురణ: కె. విద్యాపతి, నవిపేట నిజామాబాద్ జిల్లా.]*

మంచి కథలు వ్రాయటం, వ్రాయగలగటం ఎట్లా ఉన్నా, ఏదో వ్రాయాలనే ఉత్సుకత చాలా మందిలో కనుపిస్తుంది. మనస్సులోని ఊహలన్నింటినీ కాగితంమీద పెడితే చాలు కథ అయిపోతుంది అనుకునేవారే ఎక్కువ. కథ అనే సాహిత్య ప్రక్రియకు కొంత శిల్పం, కొన్ని పరిధులు, వస్తు వివేచన ఉన్నాయని విస్మరిస్తున్నారు కొందరు.

ఈ ఇంద్రధనుస్సులోని పండ్రెండు రచనలు ఏ సాహిత్య ప్రక్రియకు చెందుతాయో చెప్పటం కష్టం. అయితే ఇవి కథలుమాత్రం కావు. రచయిత చెప్పదలచుకున్నవాటిని చెప్పారు. అంతే.

'ఇంద్రధనుస్సు' లోని నాయిక స్వాహాదేవి లక్షాధికారి భార్య. ఆమె స్వగతంలో తాను ప్రేమించినవారి గురించి, తనను ప్రేమించిన వారి గురించి చెప్పుకుంటుంది. జీవితంలో తారసపడ్డ, ఎదురైన ప్రతి యువకుడు, పురుషుడు తననే ప్రేమిస్తున్నాడని కలలు కంటుంది, పాపం!

రెండవది 'ఫిబ్రవరి ఐదు'. ప్రళయం వస్తుందనుకొన్న రోజు. ఆ క్రితం రోజు సమాజంలోని నానావిధాల వ్యక్తుల మనస్తత్వ రీతుల్ని వివరించారు ఈ రచనలో. పరిపూర్ణత్వం లేకపోయినా చదివించగలిగిన రచన ఇది.

కాలేజీ విద్యార్థుల ప్రణయాలు, ప్రేమలు వర్ణించే రచనలు కొన్ని. మొత్తంమీద చాలా భాగం 'ఈ సంపుటిలోని రచనలు చప్పగా ఉన్నా'యనే చెప్పాలి. శ్రీ కందికొండ కథలు కాకుండా, చిన్న చిన్న స్కెచెస్ వ్రాయ ప్రయత్నిస్తే కృతకృత్యులు కాగలరేమో! కథావస్తువులను ఎన్నుకోవటంలో కూడా విచక్షణ అవసరం. స్వంతంగా ఆలోచించటమూ అవసరం.

—శార్వరి

## జీవితానికి అర్థం

జేబులోఉన్న అర్ధ రూపాయి బిళ్ళతీసి వాడి చేతిలో పెట్టాను. వాడి కళ్ళలో—

ఎంత కాంతి!
ఎంత తృప్తి!
ఎంత సంతోషం!
రెండు చేతులెత్తి దణ్ణం పెట్టాడు.
హృదయపూర్వకంగా ఆశీర్వదించాడు.
ఎందుకు?

ప్రాణం నిలిపానని.
కానీ బ్రతుకంటే ఎందుకంత ఆశ?
దానిమీద ఎందుకంత మోజు?
చేదులాంటి జీవితంపై ఎందుకంత తీపి?
ఇదే అర్థంకాని ప్రశ్న!

జీవితంమీద వాడికున్న ఆశలో, మోజులో, తీపిలో, ప్రాకులాటలో, ఆరాటంలో, నూరో వంతయినా నాలో ఉంటే ఎంత బాగుణ్ణు!

సామాన్యులైన వాళ్ళంతా ఎందుకు బ్రతుకుతున్నారు? బ్రతుకుకోసం ఎందుకలా ప్రాకులాడుతున్నారు? వాళ్ళ దారంట నేనూ పోతేనేం?

నిశ్చింతగా, నిర్లిప్తంగా,
నలిగిన బాటలో నడిచిపోవడంలో
ఎంత తృప్తి, ఎంత ఆనందం ఉన్నాయి!
భార హృదయం తేలికైంది.
ఆ రోజు—

అర్ధ రూపాయతో తెలుసుకొన్న విషయం కోటి రూపాయల విలువను మించింది. జీవితానికి అర్థం చెప్పింది! ఆశలు రేపింది. అనురాగం నింపింది.

"ఆ రోజు" నెలా మరచిపోను ?

ఉంటాను.

నీ
రాఘవ.' ★